# నేడు అచ్చంపేటకు
# ఇద్దరు మంత్రుల రాక

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో నేడు సోమవారం ఇద్దరు మంత్రులు పర్యటించనున్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలో నిర్వహించే అచ్చంపేట, కల్వకుర్తి బి ఎల్ ఏ ల సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రానున్నారని సోమవారం జరిగే బిఎల్ఎ ల కమిటీ సభ్యులు సమావేశం విజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

సోమవారం 1 ఏప్రిల్ 2024 పేజీలు 8

# నీవు సిఎం వా? నీ మాటలేంటి ?

## - నన్ను ఎదుర్కొనే ధైర్యం లేక వ్యక్తిగత ఆరోపణలు - సిఎం రేవంత్ రెడ్డిపై డికె అరుణ ఫైర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మహబూబ్‌నగర్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డికె అరుణ ఫైర్ అయ్యారు. తనను కించపరిచేలా దొరసాని అని మాట్లాడేందుకు సిఎం భేషరతుగా క్షమాపన చెప్పాలని ఆమే డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డికె అరుణ మాట్లాడుతూ నీవు సిఎం వా? మీ మాటలేంటి? అంటు నిలదీశారు. నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఖబద్దార్ అని హెచ్చరించారు. అధికారం ఉంది కదా అని అడుదిడ్డంగా మాట్లాడితే అరుణమ్మ చూస్తూ ఊరుకోదు అన్నారు. ఈ జిల్లా ప్రజలు నిన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నీవు పాలమూరు కోసం ఏమి చేశావో చెప్పు అన్నారు. వ్యక్తిగత చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. బిఆర్‌యస్, కాంగ్రెస్ కుమ్ముక్కై గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పుడు ప్రచారం బయటపడింది అన్నారు. ఈ విషయంలో టిఆర్‌యస్ తన గుంత తానే తవ్వుకున్నది అని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు ఎన్ని? కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది అని ప్రశ్నించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు తెచ్చింది నేనే అని, హైవేలు, రైల్వే లైన్లు వేసింది బిజెపియే అని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి అయిన అమలు చేశారా? అని ప్రశ్నించారు. పాలమూరు జాతీయ హోదా గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు. రాష్ట్రంలో తాగు, సాగునీరు కష్టాలు మొదలయ్యాయి. ముందు ఆ సంగతి చూడు అని హితవు పలికారు. కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి కేవలం ఫెక్సీ ప్రచారానికే పరిమితమయ్యారు అని, కొత్త పార్లమెంటు కట్టిన సంగతి ముందుగా తెలుసుకోవాలని సూచించారు. ఇలాంటి వ్యక్తి ఢిల్లీకి ఎలా వారధి అవుతాడో ప్రజలు ఆలోచించాలని ఆమె కోరారు.



# ఏసుక్రీస్తు మార్గము ఆచరణీయం

- ప్రభువు పునరుత్థానానికి సాంకేతికంగా ఈస్టర్ పండుగ
- ప్రేమ సహనం శాంతిని పంచిన కరుణామయుడు క్రీస్తు





**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** ఏసుక్రీస్తు శిలువ మరణాన్ని పొంది మానవాళి పాపాలను క్షమించడానికే భూమిపై మళ్ళీ అవతరించారని మహబూబ్నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి అన్నారు ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ఎంబి సీయోను చర్చిలో ఏర్పాటు చేసిన వేడుకలకు వారు పాల్గొని మాట్లాడారు లోక కళ్యాణ కళ్యాణం కోసం ప్రభువు యేసు మళ్లీ వచ్చిన రోజే ఈస్టర్ పర్వదినం అని అన్నారు ప్రేమ సహనం శాంతిని పంచిన కరుణామయుడు క్రీస్తు అని ఆయన ప్రేమ స్వరూపుడని పేర్కొన్నారు రూపాలు వేరైనా అంతిమంగా భగవంతుడు ఒక్కడేనని ఒకటి పట్ల ఒకరు ప్రేమతో దయ గుణంతో వ్యవహరించాలన్నారు ఎంబి సీయోను సంఘంలో క్రైస్తవులకు సంఘము చిన్నదిగా ఉన్నందుకు వివాహాలు ఏవైనా కార్యక్రమాలు చేసుకోవాలంటే ఇబ్బందిగా ఉంటుందని ఒక స్థలము మాకు ఇప్పించాలని సంఘ సెక్రటరీ జి యోన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కి విన్నవించుకోవడం జరిగింది అందుకు ఎమ్మెల్యే స్పందించి మీరందరూ నా కోసము ప్రార్థనలు చేసి నన్ను ఆశీర్వదించినందుకు మీకందరికీ నేను రుణపడి ఉంటాను అని ఆయన తెలిపారు ఇందిరమ్మ అంటేనే క్రైస్తవులు ఆరాధిస్తారని దేశంలో కూడా ఇందిరమ్మ రాజ్యం రావాలంటే పాలమూరు లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి వంశి చందర్ రెడ్డి నీ ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే కోరారు చర్చి విషయంలో కొన్ని విషయాలు నా దృష్టికి వచ్చాయని మీరు స్థలము అడిగినారు స్థానిక సంస్థ ఎన్నికలు అయిన వెంటనే స్థలము నేను మీకు ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు అనంతరము ఈస్టర్ పండుగ ను క్రైస్తవ సోదరులు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉషారాణి ప్రేమ్ కుమార్ మండల కోఆప్షన్ సభ్యులు మహమూద్ అప్పంపల్లి సింగల్ విండో అధ్యక్షులు సురేందర్ రెడ్డి దేవరకద్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ప్రశాంత్ సంఘ పాస్టర్ రెవరెండ్ గిద్యోన్ చైర్మన్ మోష వైస్ చైర్మన్ ప్రకాశం సెక్రటరీ జి యోన సుదర్శన్ ఆనంద్ ఫీలోగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శేఖర్ ప్రతాప్ యాకోబ్ రాజు మలగార్ ఎంబీసీ యూత్ పాల్గొన్నారు.

# తైబజార్ రేపటి నుంచి రద్దు
# ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

- తైబజార్ నుంచి వీధి వ్యాపారులకు నేటితో విముక్తి
- తైబజార్ పేరున బలవంతపు వసూళ్లు చేస్తే చుట్టూ రిత్యా చర్యలు
- రేవంత్ రెడ్డి ని చూపించి పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు అడుగుతాం
- పేదల చెమట ద్వారా వచ్చే ఆదాయం మనకు అవసరం లేదు



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వీధి వ్యాపారులకు ఇచ్చిన మాట ప్రకారం తైబజార్ ను రద్దు చేస్తున్నట్లు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల చెమట ద్వారా వచ్చే ఆదాయం తో, వారి రక్త మాంసాల ద్వారా వచ్చే ఆదాయం మనకు అవసరం లేదని, ఇతర మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తామని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ రూపంలో అధిక నిధులు తెస్తామని, సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న షాపుల ఆద్దెను సామరస్యంగా వసులు చేస్తామని ఆయన చెప్పారు . మహబూబ్ నగర్ మున్సిపాలిటీ హస్తగతం చేసుకున్న తరువాత, కౌన్సిల్ తీర్మానం చేసి, తైబజార్ రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చూపి మహబూబ్ నగర్ లో పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి ని గెలిపించాలని ప్రజలను కోరుతామని ఆయన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం 75 సంవత్సరాలుగా వేచి చూశామని, ఇప్పుడు ఆ అవకాశం మనకు లభించడం సంతోషంగా ఉంది అని, సిరిసిల్ల, గజ్వేల్ మాదిరిగా మహబూబ్ నగర్ అభివృద్ధి చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేష్, సిజె బెనహర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్ల మండలంలో ఎం. బి.చర్చిలో ఘనంగా ఈస్టర్ పండుగ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో ఎంబి చర్చిలో ఘనంగా ఈస్టర్ పండుగ నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవాలి సంక్షేమం కోసం క్రీస్తు పునరుద్ధరణ పొందిన పవిత్రమైన ఈస్టర్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదరీ సోదరీమణులు,ఈస్టర్ పర్వదిన శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సందేశకుడు నోబుల్ ,పాస్టర్ సువార్త రాజు, చైర్మన్ ప్రభు, ట్రెజరర్ రాజన్న, మరియు కౌకుంట్ల మండల క్రైస్తవ సోదరీ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ గ్రేడింగ్ లో విద్యార్థుల ప్రతిభ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణంలోని వెంకటరమణ థియేటర్ వద్ద ఆదివారం నిర్వహించిన కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. సీనియర్ మాస్టర్ ఇలియాస్ బిన్ సిద్దిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మండల సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థులు ఆంజనేయులు , భాను శ్రీ, ఈశ్వరి, అలీషా బేగం, పాటు స్థానిక విద్యార్థులు పాల్గొని బెల్టులు, ప్రశంస పత్రాలు అందుకున్నారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## 7 న ఉగాది కవి సమ్మేళనం

**పాలమూరు మేజర్ న్యూస్ :** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని లుంబిని పాఠశాల, పాలమూరు సాహితి ఆధ్వర్యంలో ఈనెల ఈనెల 7న ఉగాది కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పాలమూరు సాహితి అధ్యక్షుడు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంలోని లుంబిని పాఠశాలలో ఉదయం 10 గంటలకు జరిగే సమ్మేళనానికి లుంబిని స్కూల్ డైరెక్టర్ కె. లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షత వహిస్తారని, ముఖ్యఅతిథిగా ప్రముఖ సంపాదకులు మణికొండ వేదకుమార్, విశిష్ట అతిథులుగా ప్రముఖ న్యాయవాది వి.మనోహర్ రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రఘు, ఆత్మీయ అతిథిగా కాళోజీ అవార్డు గ్రహిత కోట్ల వెంకటేశ్వరరెడ్డి హాజరుకానున్నారని పేర్కొన్నారు. కవులు, సాహితీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మెమెంటో బహూకరించనున్నట్లు తెలిపారు.

## బుద్ధారం చెక్ పోస్ట్ దగ్గర లక్ష 35 వేల రూపాయలు సీజ్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గండి చెక్ పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎలాంటి ఆధారం లేకుండా 1,35,000 తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు మండల పరిధిలోని ఆముదాలకుంట తండాకు చెందిన లంబాడి భాష నాయక్ 1,35,000 ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తుండగా పట్టు కొని సీజ్ చేసినట్లు తెలిపారు.

## దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం - ప్రజా ఆశీర్వాద యాత్ర సమావేశంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** దేశ అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమవుతుందని చేవెళ్లే ఎంపీ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజా ఆశీర్వాద యాత్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని మహమ్మదాబాద్. కొమిరెడ్డిపల్లి. కంచన్ పల్లి. మోకార్ల బాద్. చౌదర్పల్లి. గాదిర్యాల్. తదితర గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాష్ట్రాల అభివృద్ధి కోసం నిత్యం పనిచేస్తున్న నరేంద్ర మోదిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు వచ్చే ఎన్నికల్లో బిజెపి చేవెళ్లలో ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం పేర్లు పెట్టుకొని ప్రజలకు చేరువయ్యారని బిజెపికి నష్టం చేశారని తెలిపారు. ప్రస్తుతం అలా కాకుండా కేంద్రం యొక్క పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి తెలియజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు విన్నఈశ్వరప్ప. గిరమొని శ్రీనివాస్. పార్టీ అధ్యక్షుడు కృష్ణ. శంకర్ నాయక్. సురేష్. చౌదరి శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

## దిలీప్ కుమార్ ముఖర్జీకి ఘన నివాళులు అర్పించిన - ఏ పి జి వి బి ఉద్యోగులు



**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఆరాధ్య దైవం, కామ్రేడ్ దిలీప్ కుమార్ ముఖర్జీ 11వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మహబూబ్ నగర్ లోని రెడ్ క్రాస్ భవన్ లో ఆదివారం ఏపీజీవీబీ ఉద్యోగులు దిలీప్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన రక్త దాన శిబిరంలో ఆ సంస్థ ఉద్యోగులు 52 మంది రక్తదానం చేశారు.ఏ పి జి వి బి ఆఫీసర్స్ అసోసియేషన్, ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు కామ్రేడ్ బి రవికాంత్ ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు మక్కడ్, ఓ బి సి డబ్ల్యూ ఏ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, ఎస్ సి ,ఎస్ టి డబ్ల్యు ఏ అధ్యక్షులు గోపాల్ నాయక్, ఉద్యోగుల సంఘం నాయకులు విజయ్ కుమార్, ఏ ఐ ఆర్ ఆర్ ఈ ఏ వైస్ ప్రెసిడెంట్ భిక్షమయ్య, ఉభయ సంఘాల ప్రాంతీయ కార్యదర్శులు వీరేశ్, ప్రవీణ్, యం సి మెంబర్, యూత్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త బాబుల్ రెడ్డి, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త ల అశ్విని చంద్రశేఖర్, అశోక్ కుమార్ , రిటైర్డు బ్యాంకు మేనేజర్లు నాగేష్, రాజేందర్ కుమార్ పాల్గొన్నారు.రక్త దానం చేసిన దాతలకు, నిర్వాహకులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సర్టి ఫికెట్లను ప్రదానం చేశారు.

## అనాథ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ పంపిణీ



**పాలమూరు మేజర్ న్యూస్ :** రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఏనుగొండ అనాథ ఆశ్రమం విద్యార్థులకు ఆదివారం ఉచితంగా స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్లు పంపిణీ చేశారు.మ్యాన్ కైండ్ ఫార్మా లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ వైస్ చైర్మన్లు డాక్టర్ లయన్ నటరాజ్,డాక్టర్ సామే ల్,రెడ్ క్రాస్ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు లయన్ జి.రమణయ్య, కోశాధికారి జగపతి రావు,జూనియర్,యూత్ రెడ్ క్రాస్ సమన్వయ కర్తలు అశ్విని చంద్రశేఖర్, బాబుల్ రెడ్డి, మేనేజర్ నరసింహ, మ్యాన్ కైండ్ ఫార్మా లిమిటెడ్ ప్రతినిధులు రాజ్ కుమార్, శివ కుమార్ పాల్గొన్నారు.

## కృష్ణమ్మ నీటితో రైతుల కన్నీటిని తుడుస్తా...



**కోయిలకొండ మేజర్ న్యూస్:** కృష్ణా జలాలతో నియోజకవర్గంలో ఉన్న బీడు భూములకు సాగునీరు అందించి రైతుల కన్నీటిని తు డుస్తానని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలో ఉన్న గార్లపాడు లో ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పాల్గొని, అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మహబూబ్నగర్ జిల్లాను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు అందుతాయని తెలిపారు. అదేవిధంగా మహబూబ్నగర్ జిల్లాలో ఉన్న ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిషేక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రా జునాయక్ ,రవి నాయక్, రాము నాయక్, మల్లికార్జున్ గౌడ్, జనార్ధన్, రామస్వామి, శేఖర్,జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన యువకులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో వనపర్తి అధ్యక్షులు బచ్చు రామ్ అధ్యక్షతన రవి ఆధ్వర్యంలో రాజనగరం 12 వార్డు నుంచి 40 మంది యువత బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి అధ్యక్షుడు నారాయణ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. జిల్లా అధ్యక్షుడునారాయణ మాట్లాడుతూ....ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలతో యువకులు పెద్ద ఎత్తున ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారని, రష్యా ఉక్రెన్ యుద్ధం సమయంలో భారతదేశ పౌరులు దాదాపు 30 వేల మంది యువకులు ఎంబిబిఎస్ చదువుకుంటున్నారని, మన భారత దేశమే కాకుండా మనజాతీయ జెండాలు పట్టుకొని ఇతర దేశాలు యువకులు యువతులను బార్డర్ దాటించాడని అదే నరేంద్ర మోడీ సాధించిన ఘనత అని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి రాష్ట్ర ఓబిసి శ్రీశైలం అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ బిజెపి జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్ కుమారస్వామి బిజెపి పట్టణ కార్యదర్శులు రాము రాయన్న సాగర్ విజయ్ ఉపేందర్ దాసర్ల రవి , రాఘవేంద్ర, రఘు, శివ రాములు దాదాపు 40 మంది కార్యకర్తలు రాజనగరం యువకులు బిజెపిలో చేరారు. ఎంపీ అభ్యర్థి భరత్ ను గెలిపించాలని పెద్ద ఎత్తున రాజనగరం ఓటు బ్యాంకు తేవాలని యువతకు సూచించారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ఐకెపి సెంటర్ల ద్వారా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు వినతి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలాపూర్ గ్రామములో వరి కొనుగోలు కేంద్రాని మహిళా సంఘాల సభ్యుల వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనివనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తుడిమేగారెడ్డిని కలిసిన శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరిరాజు కంబాలాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కంబలాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటస్వామి, ఎస్ బుడ్డయ్య టైలర్ కృష్ణయ్య, జే లక్ష్మయ్య జే కొండయ్య వంకర మౌని కురుమూర్తి ఎం శేఖర్ బోయ కృష్ణయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## డీఎస్సీకి సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా మెటీరియల్ పంపిణీ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో సాయమ్మ – బుచ్చన్నచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డీఎస్సీకి సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం 2000 మందికి ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందని ఎస్ఎ బియు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పద్మారాణి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. విజేత కాంపిటీషన్స్ పబ్లికేషన్స్ చైర్మన్ సాయిబాబు, హైకోర్టు,సుప్రీంకోర్టు సీనియర్ కౌన్సిల్ కె వెంకటరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో వాగ్దేవి కళాశాల డైరెక్టర్ జి శ్రీనివాస్,టీఆర్ఏఎస్ఎంఎ అధ్యక్షులు పాపయ్య నాయుడు, వనపర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస గౌడ్, సిటిజన్ ఫోరం అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, కళాభినందన్ సంస్థ అధ్యక్షులు ఎం బాలస్వామి, యాదవ సంఘం నాయకులు చిన్నయ్య, వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ డి స్వప్న,ప్రిన్సిపాల్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. కీర్తిశేషులు మీరాశి పల్లె గొల్ల బుచ్చన్న విగ్రహాన్ని కుటుంబ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.... ఎదిగినంత మాత్రాన సరిపోదు సమాజానికి ఏదైనా తిరిగి ఇవ్వాలని ఉద్దేశంతో నిరుద్యోగ యువకులకు గతంలో కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ కోసం మెటీరియల్ పంపిణీ చేశామన్నారు. ఇప్పుడు డీఎస్సీ కోసం సిద్ధం చేసిన మెటీరియల్ పంపిణీ చేస్తున్నామన్నారు. ట్రస్టు సేవలను వక్తలు కొనియాడారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ, మండలం లోని రాయచూరు మార్గంలో అయిజ సమీపంలో శనివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గోవిందమ్మ (65) మృతిచెందింది. గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన గోవిందమ్మ తన మనవరాలి ప్రసవం నిమిత్తం అయిజలోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. ఆమెను చూసేందుకు ఆదివారం రాత్రి తన మనవడు రాజు ద్విచక్ర వాహనంపై చిన్నోనిపల్లి నుంచి అయిజకు బయలుదేరారు. అయిజ సమీపంలో రాయచూరు మార్గంలోని పెట్రోల్బంక్ వద్ద బైక్ అదుపుతిప్ప కిందపడింది. గోవిందమ్మ తలకు బలమైన గాయం కావడంతో అక్కడిక్కడే మృతిచెందింది. ఆమెకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని షాలేము యం బి చర్చ్ లో ఆదివారం పాస్టర్ రెవరెండ్ పిఎం పరంజ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ రెవ. పి. యం. పరంజ్యోతి మాట్లాడుతు రెండు వేల సంవత్సరాల క్రితం యేసు క్రీస్తు మానవులను పాపము నుండి మరణము నుండి విడిపించి రక్షించుటకు సిలువపై మరణించి పాతిపెట్టబడి మూడవ దినమున మృత్యుంజయుడై లేచాడని తెలిపారు. 40 దినములు ఉపవాసం ఉండి ఆదివారం ముగించారు. శుక్రవారం సమాధి చేయబడిన క్రీస్తు ఆదివారం తిరిగి లేచాడని మరియు ఆయనను విశ్వసించుట ద్వారా మనము ఆయన రెండవ రాకతో లేపబడుదుము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చ్ చేర్మన్ సహెూ. ఇ. జి. జేమ్స్, వైస్ చైర్మన్ సహెూ అబ్షాలోము, సెక్రటరీ జె. జె. కరుణాకర్, భాస్కర్ మరియు సంఘ పాస్టరమ్మ శాంత కుమారి సంఘ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ధరూర్ హైస్కూల్ విద్యార్థిని నవిత
## మానవత్వం బ్రతికే ఉందని నిరూపించిన విద్యార్థిని నవిత



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ర్యాలంపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన భార్యతో కలిసి శనివారం మధ్యాహ్న సమయంలో రాయిచూర్ కు వెళ్దామనుకొని ధరూర్ బైపాస్ రోడ్డుమీద నిల్చొని బస్సు కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఎండవేడిమికి తట్టుకోలేక ఒక్కసారిగా కుప్పకూలి క్రిందపడిపోవడంతో,అదే రోడ్డు మార్గాన ధరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని నవిత వృద్ధునికి మంచి నీళ్ళు అందించి తన స్నేహితుల సహాయంతో ప్రక్కనే ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ దగ్గరకు అతి కష్టంమీద తీసుకొని వెళ్లి పడుకోబెట్టింది. ఇదంతా దగ్గరుండి గమనించిన బిజ్వారం తిరుమలేష్,విద్యార్థిని నవితతో మాట్లాడుతూ...ఏమైతదమ్మా ఈ పెద్ద మనిషి అని అడుగగా అందుకు విద్యార్థిని నవిత బదులిస్తూ...ఎవరైతే ఏంటి అంకుల్ కష్టంలో ఉన్న వారికి మనవంతుగా సాటి మనిషికి సహాయపడటమే నా ఉద్దేశం అని బదులిచ్చారు. ఇది విన్న అక్కడ చూస్తున్నవారంత ఒక్కసారిగా సైలెంట్ అయిపోయి విద్యార్థిని మనస్తత్వానికి ఫిదా అవుతూ,అభినందనలు తెలియజేశారు. నవిత తో పాటుగా వారి స్నేహితులను బిజ్వారం తిరుమలేష్ అభినందించరు.

## యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
## పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రామలింగం



**మక్తల్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ఎక్కడకి పోయిందని ఆదివారం మరికల్ లో నిరుద్యోగ యువతను కలిసి పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రామలింగం మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటిన ఇప్పటివరకు ఎలాంటి జాబ్ నోటిఫికేషన్లు ఆ ప్రభుత్వం స్వయంగా వెల్లడించిన పాపన పోలేదు యువతను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా విద్యార్థులకు 30000 ఉద్యోగాలు రావడం జరిగిందని ఆయన అన్నారు ప్రజలకు మేము వచ్చిన 100 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చినమని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉంది అని అన్నారు కాంగ్రెస్ పార్టీ స్వయంగా ఇప్పటివరకు ఏ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకపోవడం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేడు జాబ్ క్యాలెండర్ ను మర్చిపోయిన ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆయన ఎద్దేవా చేశారు ఉమ్మడి పాలమూరు పార్లమెంట్ లో పోటీ చేస్తున్న రెండు జాతీయ పార్టీల నాయకులు వలస వచ్చిన వారేనని అయన అన్నారు ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ఇద్దరు ఇప్పటి వరకు నిరుద్యోగులకు ఏమి చేయలేదని ఆయన అన్నారు యువత మీరంతా ఆలోచించే టైం ఇది అని రామలింగం అన్నారు. ఈ కార్యక్రమం లో యువకులు వెంకట్ రెడ్డి నరేష్ రాజేష్ కిరణ్ కుమార్ నర్సింహా ఉన్నారు.

## బి ఆర్ కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులుకు శృతి సమస్యను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని కోరిన తండ్రి నాగరాజ్

**- నరాల బలహీనతతో బాధపడుతున్న శృతి, 8 సంవత్సరాల అమ్మాయికి రెండు నెలల మందులు అందించిన వికలాంగుల సంఘం అధ్యక్షుడు చంటి**

**- అమ్మాయి శృతికి 1000 రూపాయలు ఆర్థిక సహాయండి అందించిన బి ఆర్ కె న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు మిత్రులు సత్యం నరేష్**



**ధరూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామానికి చెందిన నాగరాజు పల్లవికి దంపతుల కుమార్తె శృతి 8 సంవత్సరాలు. ఈ అమ్మాయికి నరాల బలహీనత ఉండటం వల్ల డాక్టర్లు ఐదు సంవత్సరాల కోర్స్ వాడాలని తల్లిదండ్రులకు చెప్పడం జరిగిందని, తల్లిదండ్రుల పోషణ ఇబ్బందిగా ఉండడంతో పాప సమస్యను సోషల్ మీడియా ద్వారా దాతల సహాయ సహకారాలు అందించాలని బి ఆర్ కే న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు కు అమ్మాయి తండ్రి కోరగా ఇట్టి విషయాన్ని మిత్రులకు వికలాంగుల సంఘం అధ్యక్షుడు చంటికి తెలుపగా.. శృతి 8 సంవత్సరాల పాపకు రెండు నెలల కోర్సు కు సరిపడే మందులు ఇప్పించడం జరిగిందని రామాంజనేయులు మిత్రులు సత్యం నరేష్ 1000/- ఆర్థిక సాయం అందించడం జరిగిందని తెలిపారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి నరాల బలహీనత తో బాధపడుతున్న చిన్నారి శృతికి దాతల ఆర్థిక సాయం అందించాలని సోషల్ మీడియా ద్వారా బీ ఆర్ కే న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు తెలపడం జరిగింది.

## ఉద్యోగ విరమణ చేసిన - ఏపీజీవీబీ చీఫ్ మేనేజర్ పరమేశ్వర్ కు ఘన సన్మానం





**పాలమూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ( ఏపీజీవీబీ) కారువంగ, నాగర్ కర్నూల్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన బీ పరమేశ్వర్ ను ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ఏపీజీవీబీ రీజనల్ ఆఫీసర్లు, బ్రాంచ్ మేనేజర్లు, ఉద్యోగులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆదివారం స్థానిక ఎం వి ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముందుగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఆరాధ్య దైవం, కామ్రేడ్ దిలీప్ కుమార్ ముఖర్జీ 11వ వర్ధంతిని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏపీజీవీబీ సంస్థలో క్యాషియర్గా, ఆఫీసర్గా, బ్రాంచ్ మేనేజర్గా, చీఫ్ మేనేజర్ గా పరమేశ్వర్ అందించిన సేవలను కొనియాడారు. అత్యంత క్రమశిక్షణతో తోటి ఉద్యోగులకు మార్గదర్శిగా పనిచేయడంతో పాటు , ఏపీజీవీబీ సేవలను విస్తరింప చేయడంలో 39 ఏళ్ల పాటు నిర్విరామంగా కృషి చేశారని కొనియాడారు. ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం గోపాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపీజీవీబీ చీఫ్ మేనేజర్ రవికాంత్, ఏ ఐ ఆర్ ఆర్ బి ఈ ఏ నాయకులు బిక్షమయ్య ఏపీజీవీబీ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ క్రాంతి కుమార్, అజయ్ కుమార్ ఆనంద్, శ్రీనివాస్ యాదవ్ మల్లయ్య, రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు జయరాములు, వెంకట్రావు నామాజీ,ఏపీజీవీబీ ఉద్యోగులు, ఏ పి జి వి బి ఆఫీసర్స్ అసోసియేషన్, ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిదులు, పరమేశ్వర్ కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు. ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం గోపాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపీజీవీబీ చీఫ్ మేనేజర్ రవికాంత్, ఏ ఐ ఆర్ ఆర్ బి ఈ ఏ నాయకులు బిక్షమయ్య ఏపీజీవీబీ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ క్రాంతి కుమార్, అజయ్ కుమార్ ఆనంద్, శ్రీనివాస్ యాదవ్ మల్లయ్య, రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు జయరాములు, వెంకట్రావు నామాజీ పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు - తెలంగాణలో 44 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు, ఆ జిల్లాలు అలర్ట్




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల సెల్సియస్ కు చేరే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఏప్రిల్ 3 వరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో వడగాలుల హెచ్చరిక హైదరాబాద్ వాతావరణ కేంద్రం జారీ చేసింది. రోజురోజుకూ ఎండలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే సూర్యుడు సెగలు కక్కుతున్నాడు. తెలంగాణలో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల సెల్సియస్ కు చేరే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఏప్రిల్ 3 వరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో వడగాలుల హెచ్చరిక జారీ చేసిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఏప్రిల్ 1న నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ జిల్లాలతో పాటు వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, మహబూబ్ నగర్ లలో కూడా ఏప్రిల్ 3, 4 తేదీల్లో వడగాలులు వీచే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల సెల్సియస్ కు చేరుకునే అవకాశం ఉంది. తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతుండటంతో ఏప్రిల్ 3 వరకు వడగాలులు ఉంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది.

## బీజేపీ లో చేరిన పలు పార్టీల నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో 12వ వార్డు రాజనగరం కు సంబంధించిన టిఆర్ఎస్ , కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపి పార్టీలో నల్లబోతుల రవికుమార్ ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో బీజేపీ లో చేరారు. బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు అయ్యవారి ప్రభాకర్ రెడ్డి ఓబిసి రాష్ట్ర నాయకులు శ్రీశైలం, స్టేట్ కార్యవర్గ సభ్యులు సపరేట్ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు బచ్చు రాములు ,,తాలూకా సమన్వయకర్త శ్రీనివాస్ గౌడ్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.... దేశమంతా మోడీ మాయమైందని, మోదీ మరొకసారి ప్రధానమంత్రి కావాలని బలంగా కోరుకుంటున్నారని, దీనిలో భాగంగా నాగర్కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భారత్ ప్రసాద్ ను బిజెపి తరఫున గెలిపించి, పార్లమెంటుకు పంపాల్సిన గురుతర బాధ్యత వనపర్తి నియోజకవర్గ ప్రజలపై ఉన్నదని దీనికి అనుగుణంగా కార్యకర్తలు నాయకులు గడప గడపకు బిజెపి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను సవివరంగా వివరించి, బిజెపికి ఎందుకు ఓటేయాలని దానిమీద పూర్తి స్థాయిలో గడప గడపకు తీసుకుపోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్టీ అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ... బిజెపి రాబోయే ఎన్నికల్లో వనపర్తి తాలూకాలో భారీ మెజార్టీ ఇచ్చే బాధ్యతను కార్యకర్తలందరం భుజస్కందాలపై వేసుకొని భరత్ గెలుపుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని తెలిపారు. దేశభక్తి, దేశాభివృద్ధి ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండాగా గల భారతీయ జనతా పార్టీకి ఓటు వేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వం వాటా మెజారిటీగా ఉందని ఇక్కడ పార్టీ ప్రతినిధులు లేనందువల్ల సమాచారాన్ని స్థానిక ప్రభుత్వాలు మభ్యపెట్టడం నేనే మొత్తం చేస్తున్న మన తీరులో ఊకదంపుడు ఉపన్యాస ఇస్తూ మోడీ ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాల సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరనీయడం లేదని విమర్శించారు.

## వడ్డెరలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు చర్యలు చేపడతాం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వడ్డెర కులాస్తుల కులవృత్తికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని, వడ్డెరలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు చర్యలు చేపడతామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన జెరిపేటి జైపాల్ సన్మాన వేడుకలో ఎమ్మెల్యే మేఘారెడ్డి , నాగర్కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ఐలమల్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తిరి గణేష్ రాష్ట్ర వైస్ చైర్మన్ కుంచపు దేవరాజ్ బాలరాజ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ , వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, కౌన్సిలర్స్ బ్రహ్మం, సుమిత్ర యాదగిరి ,చీర్ల సత్యం ,లక్ష్మీ రవి యాదవ్ ,విభూతి నారాయణ ,మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు ,యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ,ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ ,ఆదిత్య శశాంక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని వార్కంటీన్ మెమోరియల్ ఎంబి చర్చ్ లో ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ఆదివారం తెల్లవారు జామున 5 గంటల నుంచి ఈస్టర్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వర్కాంటిన్ మెమోరియల్ ఎంబి చర్చి కి భక్తులు తరలి రావడంతో చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. మరణాన్ని జయించి సజీవుడైన దేవుడు యుగ యుగాలకు సజీవుడై ఉండే యేసయ్య అని వార్కంటిన్ మెమోరియల్ ఎంబి చర్చ్ పాస్టర్ రెవరెండ్ జేబీ రాజ్ అన్నారు, భక్తులకు దైవ సందేశం చేస్తూ, లోకాన్ని మరణాన్ని జయించిన దేవుడు సృష్టికి మూలం ఆరాధ్య దైవం ఏసు ప్రభువేనన్నారు, ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ చైర్మన్ జోహార్న, వైస్ చైర్మన్ స్టీవెన్ సన్, సెక్రెటరీ రామస్వామి, జాయింట్ సెక్రెటరీ జగదీష్, ఇజ్రాయిల్ కృష్ణమూర్తి, ఇంజమూరి రాజు, సురేష్ బాబు, నేరటి ప్రభాకర్, బొల్లె రాజు, యూత్ నేరటి రవి నందు జ్యోతి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దు....

### మార్కెట్ కార్యదర్శి భగవంతు.....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతులు పండించిన పంటను మార్కెట్ యార్డులోనే విక్రయించాలని, దళారుల చేతుల్లో మోసపోవద్దని మార్కెట్ కార్యదర్శి భగవంతు తెలిపారు. ఆదివారం వ్యవసాయ మార్కెట్ యార్డుకు 440 క్వింటాల వేరుశనగ రావడం జరిగిందన్నారు, గరిష్ట ధర 7052, కనిష్ట ధర 5604, మోడల్ ధర 5660 ధర పలికిందన్నారు, అదేవిధంగా 102 క్వింటాల 50 కిలోల ఆముదాలు మార్కెట్ కు రావడం జరిగిందన్నారు, గరిష్ట ధర 5660, కనిష్ట ధర 5604, మోడల్ ధర 5660 ధర వచ్చిందన్నారు, తూనికలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా కాంట వద్దనే రైతులు ఉండాలని సూచించారు, రైతులకు సాధ చిట్టిలు ఇవ్వకుండా తక్ పట్టీలు ఇవ్వాలని కమిషన్ ఏజెంట్లకు సూచించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మిట్ట సద గోడు గ్రామానికి చెందిన మేకల చంద్రయ్య కుమారుని వివాహ మహోత్సవ కార్యక్రమానికి ఆదివారం అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజు నాయక్ తండాలో గంప జాతర



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న రాజు నాయక్ తండ గ్రామపంచాయతీ లోని గిరిజనులు గంప జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు గిరిజనులు గ్రామం నుంచి గంప జాతరకు అవసరమైన సాహిత్యాన్ని సమీపంలో ఉన్న పొలాల ప్రాంతాలకు ఊరేగింపుతో వెళ్లారు. పొలాల దగ్గర వంటలు చేసుకొని సంబరాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. గంప జాతర వెళ్లడం వలన గ్రామంలో ఉన్న గిరిజనులు ఆయురారోగ్యాలతో ఉంటారని గిరిజనుల ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు రాము నాయక్, తులసి రాము నాయక్, వెంకట్ నాయక్, శ్రీను నాయక్, హనుమంతు నాయక్, జమ్లా నాయక్, లిబ్యా నాయక్, గిరి, పక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే ఆసుపత్రి కార్మికుల ఐదు నెలల వేతనాల బడ్జెట్ విడుదల

**- ఏప్రిల్ ఒకటి నుండి నిర్వహించే నిరవధిక సమ్మె విరమణకు పిలుపు**

**- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సురేష్**



**లింగాల, మేజర్ న్యూస్ :** తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పోరాట ఫలితంగానే ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల ఐదు నెలల పెండింగ్ వేతనాల బడ్జెట్ విడుదల అయ్యిందని ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉన్న జిల్లా ఏరియా ఆసుపత్రులు మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు చెల్లించాల్సిన అర్థ సంవత్సర పెండింగ్ వేతనాలను ఉగాది, రంజాన్ లాంటి పర్వదినాలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ కి ఏప్రిల్ ఒకటి నుండి రాష్ట్రవ్యాప్త ఆస్పత్రి కార్మికుల నిరవధిక సమ్మె డిమాండ్ నోటీస్ అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 26 నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆసుపత్రిలో రోజుకు ఒక గంట పాటు వివిధ రూపాలలో ఆందోళనలు కార్మికులు చేపట్టారని ఇందులో భాగంగా టీవీవిపి కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ జోక్యం చేసుకొని యూనియన్ ప్రతినిధులతో కార్మికులతో రెండు మూడు దఫాలుగా చర్చలు జరిపి సమ్మెకు వెళ్లొద్దని చెప్పారని కానీ యూనియన్ నాయకులు జీతాలు చెల్లిస్తేనే సమ్మె విరమిస్తామని చెప్పడంతో కమిషనర్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి కార్మికులకు రావాల్సిన ఐదు నెలల పెండింగ్ వేతనాల బడ్జెట్ ను తక్షణమే విడుదల చేశారని అన్నారు. కార్మికుల ఆకలి గోస చూసి ఆస్పత్రి కార్మికుల వేతన బడ్జెట్ విడుదల చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమని, బడ్జెట్ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఇతర ఉన్నత అధికారులకు, ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్లకు ఏఐటీయూసీ తరఫున, తెలంగాణ ఆస్పత్రి కార్మికుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అయితే ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్స్ కాలయాపన లేకుండా సంబంధిత ఏజెన్సీ కాంట్రాక్టర్లకు తక్షణం చెల్లించేటట్లు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సంక్షేమ దృష్ట రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వేతనాల బడ్జెట్ ను విడుదల చేసిందని కనుక ఏప్రిల్ ఒకటి నుండి నిర్వహించబోయే నిరవధిక సమ్మె విరమిస్తున్నామని కార్మికులందరూ సమ్మెలోకి వెళ్లకుండా యదా విధంగా విధులకు హాజరు కావాలని కోరారు. వేతనాల బడ్జెట్ విడుదల పట్ల లింగాల సామాజిక ఆరోగ్య కేంద్రాలకు కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

## తండాల అభివృద్ధికి ఎమ్మెల్యే పెద్దపీట

**- ఎమ్మెల్యే జనంపల్లి పై తిరుమలగిరి ఎంపిటిసి వెంకట్రామ్ నాయక్ ప్రశంసలు**

**- పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు పట్ల హర్షం**



**బాలానగర్, మేజర్ న్యూస్ :** బాలనగర్ మండలంలోని పలు గ్రామాలలోని తాండాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని, తండాల అభ్యున్నతి కోసం పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేయిస్తున్నారని తిరుమలగిరి ఎంపిటిసి వెంకట్రామ్ నాయక్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పెద్దబాయి తండా, ఏడు గుట్టల తండా మన్యం తండా గ్రామ పంచాయతీలుకు మంచినీటి సమస్య రాకుండా ముందు చర్యలో భాగంగా ఉమ్మడి తిరుమలగిరి ఎంపీటీసీ వెంకట్రామ్ నాయక్ ఎమ్మెల్యే ఎస్ డి ఎఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేయించడం జరిగినదని వారు తెలిపారు. త్రాగునీటి అవసరాలను తీర్చుటకు పెద్దబాయి తాండ గ్రామపంచాయతీకి రెండు లక్షలు కేటాయించడం జరిగినదని పేర్కొన్నారు. అలాగే మన్యం తండాలోని జోగె నాయక్ తండా లో త్రాగునీటి అవసరాల కొరకు రెండున్నర లక్షలు కేటాయించడం జరిగినదని, ఏడుగుట్టల తండా నీటి అవసరాలను తీర్చుటకు లక్ష యాభై వేలు కేటాయించడం జరిగినదని అన్నారు. ఉమ్మడి తిరుమలగిరి గ్రామానికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభివృద్ధి రెడ్డికి మరియు తిరుమలగిరి ఎంపీటీసీ నేనావత్ వెంకట్రామ్ నాయక్ కు పలువురు తండావాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల తర్వాత కల్లేపల్లి నుండి తిరుమలగిరి వరకు బిటి రోడ్డు, కల్లేపల్లి – మన్యం తండా– గోరి గడ్డ తండా– పెద్దబాయ్ తండా నుండి గౌతమ్ పల్లి తండా వరకు బిటి రోడ్ వేయుటకు పనులు ప్రారంభం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించినట్లు వెంకట్ రామ్ నాయక్ పేర్కొన్నారు. తిరుమలగిరి గ్రామం రచ్చకట్ట కార్యక్రమం జరిగిన నాడు మన గ్రామానికి సిసి రోడ్ల కొరకు 25 లక్షలు మరియు స్కూల్ డెవలప్మెంట్ కొరకు ఐదు లక్షల కేటాయించడం జరిగినదని ఎంపీటిసి వెంకట్ రామ్ నాయక్ గుర్తు చేశారు.

## పేరూరు గ్రామ దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక చైర్మన్ సభ్యులకు సన్మాన కార్యక్రమం, - సర్వసభ సమావేశం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని పేరూరు గ్రామంలో ఆదివారం గ్రామ దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక మరియు సర్వసభ సమావేశ కార్యక్రమం నిర్వహించారు. దేవస్థాన నూతన కమిటీ ఏర్పాటైన సందర్భంగా కమిటీ సభ్యుల సలహాలు సూచనలు విన్న నూతన కమిటీ చైర్మన్, దేవాలయ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని అవసరమైన చర్యలు తీసుకుంటామని కమిటీ చైర్మన్, సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు. అనంతరం నూతన కమిటీ చైర్మన్, మాజీ చైర్మన్, సభ్యులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బంగారు చంద్రశేఖర్, మాజీ కమిటీ చైర్మన్ అంప్పయ్య, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, పేరూరు మాజీ సర్పంచ్ చామన్, కమిటీ పెద్దలు జి.రాములు, నాగిరెడ్డి, రామచంద్రయ్య, నరసింహ గౌడ్, వనం బాలస్వామి, రాజగోపాల్ రెడ్డి, సురేష్ ,కేశవ సాగర్, చంద్రారెడ్డి ,నారాయణరెడ్డి, వనం రాములు, తిరుమలేష్ వెంకటేష్ గౌడ్, తిరుపతి గౌడ్, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ లోని వడ్డేపల్లి, శాంతినగర్ .పైపాడ్ .లోని 20 పేద ముస్లిం కుటుంబాలకు దాతల సహకారం తో రంజాన్ పండగకు అవసరము అయ్యే రేషన్ సరుకులను రంజాన్ తోఫా గా ఆదివారం శాంతినగర్ సేవా సమితి వడ్డేపల్లి సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతు 2022 వ సంవత్సరము నుంచి పేద కుటుంబాలకు రేషన్ పంచుతున్నామని, ప్రతి ఒక్కరు పండగ ను సంతోషం గా జరుపుకుంటే అదే ఆనందం అని, ఇంకా ఎవరికైన రంజాన్ రేషన్ అవసరం అయితే సేవా సమితి సభ్యులను సంప్రదించాలని సభ్యులు కోరారు. సేవా సమితి సభ్యులు పెద్ద మనస్సు తో రంజాన్ రేషన్ పంచినందుకు స్థానికులు వారిని అభినదిస్తున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అస్లాం. షరీఫ్, శాలి బాష, మాలిక్, దొండే రమేష్, ఆటో ఖలీల్, చోటు మియ్య పాల్గొన్నారు.

## ఎంబి చర్చిలు ఘనంగా ఏసుక్రీస్తు పునరుద్దాన పండుగ



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో ఆదివారం ఎంబి బేతేలు చర్చిలో ఉదయం నాలుగు గంటల నుండే చిన్నలు పెద్దలు ప్రార్థన మందిరాలకు హాజరై శుక్రవారం గుడ్ ఫ్రైడే రోజున సమాధిలో పాతి పెట్టబడిన ఏసుక్రీస్తు మూడు రోజుల్లో తిరిగి లేచి గెలిచిన ఏసుక్రీస్తును గూర్చి ప్రార్థనలు చేశారు అలాగే ఉదయం నాలుగు గంటల సమయంలో పట్టణంలో పురవీధుల గుండా తిరుగుతూ జయహో ఏసుక్రీస్తు అంటూ నినాదాలు చేస్తూ తిరిగారు మన పాపాల నిమిత్తమై ఏసుక్రీస్తు నలగగొట్టబడి ఆదివారం తిరిగి లేచిన సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామాల్లోని ప్రజలు పండగ చేసుకుని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ రెవరెండ్ సీమోను, సంఘ పెద్దలు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్ ఓసి నీ అందజేసిన ఎమ్మెల్యే



**వడ్డేపల్లి మనపాడు మేజర్ న్యూస్ :** మనపాడు మండలం పరిధిలోని జల్లాపురం గ్రామానికి చెందిన జయమ్మ ఆపరేషన్ కొరకు ఐదు లక్షల రూపాయల ఎల్ వో సి ని అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు జయమ్మ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్ణసింహారెడ్డి .మహేశ్వర్ రెడ్డి. మద్దిలేటి .బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో కార్యక్రమంలో పాల్గొన్న

### జెడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య



**దరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉప్పేరు గ్రామంలో మహమ్మద్ పటేల్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు... అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీ ప్రజలకు మేలు జరుగుతుందని, గత ప్రభుత్వంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పతకాలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పేరు మొహమ్మద్ పటేల్ , ఆనంద్ గౌడ్, మోతీలాల్, ఏం మల్లారెడ్డి, రంజిత్ గౌడ్, కలీం భాయ్, యూసఫ్ భాయ్, టీ స్ టైలర్ నాసిబ్ భాయ్, షరీఫ్, వాసిం, గుడ్డెం దొడ్డి నర్సింహా, బి. కరెప్పా తదితరులు ఉన్నారు.

## ఎంబి సీయోన్ చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు






**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** ఈస్టర్ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎంబి సీయోను చర్చి ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు ఏసుక్రీస్తు శిలువపై మృతి చెంది మూడవరోజు మృత్యుంజయుడై తిరిగి ఏసు లేచినందుకు తెల్లవారుజామున క్రైస్తవులు యువకులు, చిన్నారులు అందరు కలిసి గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీగా బయలుదేరి ఊరేగింపు నిర్వహించారు క్రైస్తవ గీతములు ఆలపించారు ఒక చెట్టు వాగు లొ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరము ఎంబి.సియోన్ చర్చిలో ఏర్పాటుచేసిన ఈస్టర్ పండగ వేడుకలకు సంఘ పాస్టర్ రెవ.రెండ్ ఎస్. గిద్యోన్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య సందేశకులు పాస్టర్ రెవ.రెండ్. సామెల్ హైదరాబాద్ పాల్గొని ప్రసంగించారు పునరుద్దానము అనేది ప్రభువైన ఏసుక్రీస్తు మాత్రమే ఇప్పటికీ ఆయనను పాతిపెట్టి న సమాధి ఖాళీగా ఉన్నదని ఈ లోకంలో మానవులకు సహజంగా జన్మ దినము మరణ దినము ఉంటుందని రాజులకు రాజైన ఏసుక్రీస్తుకు సమాధి నుంచి తిరిగి లేచాడని లేఖనములు రుజువు చేయుచున్నావని ఆయన తెలిపారు మన పాపముల నిమిత్తము బలియాగం చేసిన యేసుక్రీస్తు బోధనలను మనము అనుసరించాలి ఆయన చూపిన మార్గంలో నడవాలని ఆయన సూచించారు అనంతరము క్రైస్తవ సోదరులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ చైర్మన్ జి మోష వైస్ చైర్మన్ సి ప్రకాశం సెక్రటరీ జి.యోన సుదర్శన్ ఆనంద్ ఫిలోగ్ యూత్ అధ్యక్షులు సి సౌల్ రాజ్ ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ శేఖర్ ప్రతాప్ యాకోబ్ రాజు మలాగర్ ఎంబిసి యూత్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల అభివృద్ధికి ఓటేద్దామా.. వందరోజు అబద్దానికి ఓటేద్దామా?

- బిఆర్ఎస్ పార్టీ పేద ప్రజలకు శ్రీరామరక్ష
- బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- వారంటీ గారెంటీ లేని ఆరు గ్యారెంటీ పథకాలు
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అభిలాష్ రావు





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సన్నాహాక సమావేశానికి ముఖ్యఅతిథిగాగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అభిలాష్ రావు హాజరయ్యారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ... గతంలో అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవడం జరిగింది ప్రజలకు అనేకమైన సంక్షేమ పథకాలను అందించడం జరిగింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తానని వట్టి మాయమాటలు చెప్పి ప్రజలకు మోసం చేయడం జరిగింది. ఆరు గ్యారెంటీల అమలు దేవునికే తెలుసు ప్రజల పరిస్థితి రైతుల పరిస్థితి చాలా దీనమైన పరిస్థితిగా మారింది సరైన కరెంటు నీళ్ల లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని ఎంపీగా గెలిపించి నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ గెలిచే విధంగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ... 60 ఏళ్లు లో కాంగ్రెస్ పార్టీతో సాధ్యం కానీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను పదేళ్లలో కేసీఆర్ గారి పాలనలో సాధ్యం చేసుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఈ 100 రోజులు ఆరు గ్యారెంటీలు ఏ మాత్రం కూడా ఏ ఒక్క పథకం కూడా అమలు కాలేదు కేవలం మాటలకే పరిమితమైనవి ప్రజల్లోకి ఈ పథకాలు వెళ్లే పరిస్థితి లేదు ప్రజలకు మోసం చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారాన్ని చేపట్టుకున్నారన్నారు. కెసిఆర్ పాలనలోని అమలైన సంక్షేమ పథలను ఆపివేసి ఆరు గ్యారెంటీలు ప్రజలకు మేలు చేస్తాయని మాయ మాటలు చెప్పి మళ్ళీ ఇప్పుడు కేంద్రంలో రాహుల్ గాంధీ గెలిస్తే ఈ ఆరు గ్యారెంటీ పథకాలు అమలు అవుతాయని చెప్పడం చాలా విడ్డూరంగా ఉన్నదని అన్నారు. అదేవిధంగా మన పార్టీలో ఎంపీ పదవిని అనుభవించి పార్టీకి విజ్ఞత చూపించకుండా ఇతర పార్టీలకు వారి స్వలాభం కోసం సొంత లాభం కోసం పార్టీలు మార్చిన బిజెపి నాయకులకు భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి ప్రజలందరూ నేటి నుంచే కంకణ బద్ధులై రాబోయే పార్లమెంటు ఎన్నికలలో నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ అధినేత బలపరిచిన అభ్యర్థి మాజీ ఐపీఎస్ ప్రవీణ్ కుమార్ కు ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించి నాగర్ కర్నూల్ పార్లమెంటు అభివృద్ధికి గద్వాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసుకోవడం జరిగిందన్నారు. ఎలాంటి మధ్యవర్తి లేకుండా ప్రతి పేదింటి వారికి నేరుగా సంక్షేమ పథకాలను అందించిన నాయకుడు కేసీఆర్ అన్నారు. రాబోయే ఎన్నికలలో పార్లమెంటు లో నాగర్ కర్నూల్ అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ బలపరిచిన అభ్యర్థి మన ప్రాంతవాసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఆశీర్వదించాలని కోరారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మాట్లాడుతూ... నేను నడిగడ్డ వాసిని.. బహుజన బిడ్డని.. టిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల బరిలో టిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేయడం జరుగుతుందన్నారు. నేడు పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధికి, 100 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధికి జరిగే పోటీలలో ప్రజలు ఎటువైపు తీర్పిస్తారో మీరే నిర్ణయించుకోండన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఎన్నో అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి నేరుగా ఎలాంటి మధ్యవర్తి లేకుండా సంక్షేమ పథకాలను అందించిన నాయకుడు అన్నారు. నేను బహుజన సమాజ్ పార్టీకి తో పొత్తులో టిఆర్ఎస్ పార్టీలో పోటీ చేద్దాం అనుకున్నా.. కేంద్ర బిజెపి పార్టీ కుట్రలవల్ల పొత్తు సాధ్యం కాలేదన్నారు. కాబట్టి కెసిఆర్ కు మాట ఇచ్చినందుకు ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ పార్టీలో చేరే సమయంలో అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నో ప్రలోభాలకు గురి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి వస్తే రాష్ట్రస్థాయి పదవి ఇస్తామని ఆఫర్లు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. వాటిని తిరస్కరించి కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి నేను సిద్ధమయ్యాను అన్నారు. మనమందరం కూడా పాలమూరు బిడ్డలమే పాలమూరు గడ్డలో పుట్టిన ప్రతి ఒక్కరు పాలమూరు బిడ్డ పాలమూరు అభివృద్ధి కోసం నువ్వు ఏనాడైనా కృషి చేశావా మూడు నెలలు కావడం జరుగుతుందన్నారు. గద్వాల ఎమ్మెల్యే గద్వాల నియోజకవర్గ ప్రజల కోసం గద్వాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు. 40 ఏళ్లలో సాధ్యం కానీ అభివృద్ధి కార్యక్రమాలను పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో గద్వాల ప్రాంత అభివృద్ధి కోసం మెడికల్ కాలేజీ నర్సింగ్ కాలేజీ గద్వాలలో కొత్త బస్టాండ్ ఇంటిగ్రేట్ మార్కెట్ ఇలా అనేకమైన సంక్షేమ పథకాలు అదేవిధంగా రాష్ట్రంలో ఎక్కడైనా విధంగా నిరుద్యోగ యువత కోసం కెసిఆర్ స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా విద్యను అందించారన్నారు. మే 13న నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికలకు కారు గుర్తుపైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత నాగర్ దొడ్డి వెంకట రాములు, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీలు ప్రతాప్ విజయ్ రాజారెడ్డి, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి రాజశేఖర్, వైస్ చైర్మన్ బాబర్, %ూూజూ% చైర్మన్ తిమ్మారెడ్డి, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, దౌలు, వైస్ లు సుదర్శన్ రెడ్డి రామకృష్ణ నాయుడు, వీరన్న, దామోదర్, గద్వాల్ టౌన్ పార్టీ అధ్యక్షులు, గోవిందు, ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు రాముడు, డి ఆర్ విజయ్, ఉరుకుందు రామకృష్ణారెడ్డి, వెంకటన్న, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ, సింగిల్ విండో డైరెక్టర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్య రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, రమేష్ నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, కోడిగుడ్ల సలాం, బాసు హనుమంతు నాయుడు, చక్రధర్ రావు, సతీష్, షుకుర్, రామకృష్ణ శెట్టి, రాధాకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,డివై రామన్న, భగీరథ వంశీ, చక్రధర్ రెడ్డి, మోనేష్ మారోజు, హనుమంతు, వెంకటన్న గౌడ్, నవీన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి

### - యస్.ఐ, యం.డి అబ్దుల్ ఖాదర్



**మాగనూరు,మేజర్ న్యూస్:** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని యస్.ఐ, యం.డి అబ్దుల్ ఖాదర్ తెలిపారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు అయినా వర్కూర్, కొత్తపల్లి గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు ఐ.టి.బి.పి కవాతు నిర్వహించడం జరిగింది అని యస్.ఐ తెలిపారు. ఈ సందర్భంగా మాగనూర్ యస్.ఐ, యం.డి అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని యస్.ఐ తెలిపారు. ప్రజలకు ఎన్నికల పట్ల ఆభద్రత భవం లేకుండా భరోసా కల్పిస్తామని యస్.ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు, తది తరులు పాల్గొన్నారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడిద్దాం

- సిపిఐ పార్టీ పిలుపు కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుదాం..
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి... కార్యకర్తలకు పిలుపునిచ్చారు




బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 31): కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తీప్పికొడదాం, మోడీ ప్రభుత్వరంగాన్ని పూర్తిగా ధ్వసం చేసి ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజి రవీంద్ర చారి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమాకుల జంగయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చందనా నగర్ బుడగ జంగం కమ్యూనిటీ హాల్లో భారతీయ కమ్యూనిస్టు మహాసభ సమావేశం నిర్వహించారు. అదేవిధంగా బాలాపూర్ మండల భారతీయ కమ్యూనిస్టు పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పి రాజు అధ్యక్షతను వహించారు. మహాసభ సమావేశానికి ముఖ్య అతిథులు జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమాకుల జంగయ్య తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజి రవీందర్ చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆందోజి రవీందర్ చారి మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ దేశ సంపదను ఆదాని, అంబానీలకు కట్టబెడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ధ్వంసం చేసి ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించి కార్పొరేట్ల చేతిలో పెట్టి వారికి మెయిల్ చేస్తూ పేద ప్రజలపై బారాలు మోపుతున్నారని అన్నారు. నరేంద్ర మోడీ ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి పేదవాళ్లు మరింత పేదవాళ్ళుగా ధనికులు మరింత ధనికులుగా అయ్యేందుకు మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని దానికి వ్యతిరేకంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లతో తగిన బుద్ధి చెప్పాలని, బిజెపిని ఓడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం బాలాపూర్ మండలం లో భారతీయ కమ్యూనిస్టు పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నిక కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, నూతన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,శంకరయ్య, దశరథ్ చవ్వనాయక్,అంజయ్య, రామస్వామి, యాదమ్మ, వీరస్వామి శివ మహేశ్వరి, 21 మంది నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో పోస్టులపై నిఘా

- రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దు
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- నిబంధనలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తాం
- ప్రజల మనోభావాలకు దెబ్బతీసేలా పోస్టులు పెడితే సహించేది లేదు
- మేడ్చల్ డీసీపీ నీతిఖా పంత్



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 31) : సోషల్ మీడియాలో విద్వేషకర తప్పుడు పోస్టులు, మార్ఫింగ్ చేసిన ఫోటోలతో పాటు రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నితిఖా పంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమాలు అమల్లో ఉందన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రత్యేక సోషల్ మీడియా ఏర్పాటు చేయడం జరిగిందని సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు తప్పుడు వార్తలు పెట్టే వారిపై ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు ప్రజలు ఎవరు నమ్మవద్దని సూచించారు. సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకొని తప్పుడు విద్వేషకర పోస్టులు చేసిన, షేర్ చేసిన వారి సమాచారాన్ని మేడ్చల్ డీసీపీ వాట్సాప్ నంబర్ 8712663035కు తెలియజేయాలని అట్టి సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యువత వారి యొక్క భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని నడుచుకోవాలని సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు పెట్టి ఇబ్బంది పడవద్దని భవిష్యత్ నాశనం చేసుకోవద్దని డీసీపీ నితిఖా పంత్ హితువు పలికారు.

# నాటుసారా తయారు చేయడం నేరం.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు



నాటు సారాయి తయారి స్థావరాలపై దాడులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 31): నాటు సారా తయారు చేయడం నేరమని, ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ శాఖ రంగారెడ్డి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ కిషన్ హెచ్చరించారు. ఆదివారం రంగారెడ్డి డివిజన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఆదేశానుసారం ఎన్ఫోర్స్ టీం, డీటీఎఫ్ వికారాబాద్, కొడంగల్, పరిగి, తాండూర్, మోమిన్‌పేట్, వికారాబాద్ సర్కిల్ సీఐలు, ఎస్ఐలు,



సిబ్బంది కొడంగల్ మండలంలోని మైసమ్మ, భోజనగడ్డ, బుర్రితండా, నంద్యానాయక్, ఎల్జీ, కిష్ట్యనాయక్ తండాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆయా తండాల్లో 13 లీటర్ల నాటు సారాయి, 800 లీటర్ల బెల్లం పానకంను ద్వంసం చేశారు. ఆరుగురిపై కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొడంగల్ సర్కిల్ ఎక్సైజ్ సీఐ వెంకటేశం మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా నాటుసారాయి, నల్లబెల్లం పానకంను అమ్మినా, తయారు చేసేందుకు ఉపయోగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా ఆరోగ్యాన్ని హాని కలిగించే మత్తు పానీయాలు తయారు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లయితే తమకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ప్రభుత్వ భూమిని కాపాడేదెవరు

- అధికారులు బోర్డు పెట్టి భూమిని మరిచినట్టుంది



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 31) : ప్రభుత్వ భూమిలో అధికారులు బోర్డు నాటి భూమిని మరిచినట్టుగా కనిపిస్తుంది. మూడు చింతలపల్లి మండలం జగ్గంగూడ గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డు పక్కన సర్వేనెంబర్.175 లో దాదాపు ఒక ఎకరం పైగా ప్రభుత్వ భూమి కలదు. అయితే అందులో నుంచి రాకపోకలు జరుగుతున్నాయి, ప్రభుత్వ బోర్డు చుట్టు ముట్టు నిర్మాణం చేసే పాత పరికరాలు, చెత్తాచెదారం అందులో వేయడం జరుగుతుంది. రాను రాను ప్రభుత్వ బోర్డ్, భూమి కనుమరుగయ్యే పరిస్థితి గోచిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ భూమిని కాపాడుకోవాల్సింది.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కేశపావుల వినోద్ కుమార్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 31): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఘట్కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్ కుమార్ ఆదివారం కలిశారు. సీఎంను నగరంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన వినోద్ పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అరుణాచల్ సేవా సమితి చలివేంద్రం ఏర్పాటు



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 31)ః ఎండాకాలం తాగునీటికి ఇబ్బందిలేకుండా మణికొండ మున్సిపల్‌లోని ఆంధ్రబ్యాంక్ బస్ స్టాప్ సర్కిల్‌లో అరుణాచల్‌సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటుచేయగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలింవేంద్రం ఏర్పాటుచేయడం ఎంతో హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సి.బీరప్ప, అరుణాచల్ సేవా సమితి సభ్యులు బద్రి, నాయకులు బి.శివకుమార్, ప్రతాప్‌రెడ్డి, జె.రాములు, సి.సంగీత, రమణ, లవకుమార్, జగదీష్, ప్రవీణ్, వంశీ, నాగరాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఆకుతోటపల్లిలో వైభవంగా కొనసాగుతున్న శ్రీ సురమాంబ సాహిత కంఠమహేశ్వర స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 31 )మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ సురమాంబ సాహిత కంఠమహేశ్వర స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ ఉత్సవాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అర్చకులు నవీన్ శర్మ బృందంతో అత్యంత భక్తిశ్రద్ధలతో గణపతి పూజ హోమం వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలతో ఆకుతోటపల్లి గ్రామంలో ఆధ్యా త్మిక శోభ సంతరించుకుంది. వివిధ గ్రామాల నుండి బంధువుల రాకతో ఆకుతోటపల్లి గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది. ఉదయం హోమం కార్యక్రమంలో సంఘ సేవకులు పాపిశెట్టి శ్వేత రాము దంపతులు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వల్లబ్దాస్ వీరేష్ గౌడ్, కొప్పుల శేఖర్ గౌడ్, శ్రీను గౌడ్, రవి గౌడ్, వల్లభుదాసు తిరుపతి గౌడ్, బాలరాజు గౌడ్, కర్నాటి కృాఎష్ణ గౌడ్, వి. నారాయణ, శేఖర్ గౌడ్, మారుపాకుల నర్సింహ గౌడ్, కృాఎష్ణ గౌడ్, బాల స్వామి గౌడ్, శ్రీను గౌడ్, మహేష్ గౌడ్, మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

## కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 31)ః దోమ మండలపరిధిలో ని పాలేపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బచ్చిగారి మంజుల అనారోగ్యం కారణంగా శనివారం సాయంత్రం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరుల ద్వారా ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మణికంఠ, జడల చంద్రయ్య, తిరుపతి గౌడ్, వెంకటరెడ్డి, శివకుమార్, వెంకటేష్, దస్తగిరి,మహేష్, భాను ప్రకాష్, వెంకటయ్య, చంద్రయ్య, కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం...

● సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి
● టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 31)ః కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డిలు అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో అధిక సంఖ్యలో యువకులు, మహిళలు, నాయకులు,బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ బి బ్లాక్ అద్యక్షుడు మహేష్ గౌడ్, మేడ్చల్ లీగల్ సెల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, దర్గా సుధాకర్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్, వార్డ్ ఇంచార్జ్ రంజిత్ రెడ్డి పలువురు



నాయకులు పాల్గొని కాంగ్రెస్ పార్టీలోకి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీ లలో ఐదు గ్యారెంటీలు విజయవంతంగా అమలు చేస్తుందని అన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి సి ఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని, అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో అన్ని డివిజన్లలో ప్రజలు తమ గోడును వినిపించేందుకు, తమ సమస్యలు తీరేందుకు,కాంగ్రెస్ పార్టీ ఒక్కటే మార్గమని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మాత్రమే సాధ్యమని దృఢంగా నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముందుకొస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడుతుందని నమ్మకాన్ని,తమ సమస్యలు పరిష్కరిస్తామని భరోసాను కల్పిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా పార్టీలో చేరే నాయకులందరూ కొత్త పాత అని తేడా లేకుండా కలిసి మెలిసి సమిష్టి కృషి తో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని తుంగతుర్తి రవి అన్నారు. పీర్జాదిగూడ 2వ డివిజన్,11వ డివిజన్, 25వ డివిజన్లలో నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

– చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



కట్ట వెంకటేశ్వర్లను శాలువాతో సత్కరిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 31) : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సత్య సాయి నగర్ కాలనీ, లక్ష్మీనగర్ కాలనీలో చైర్మన్ మార్నింగ్ వాక్‌లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు స్వచ్ఛ మున్సిపాలిటీ సాధనలో భాగస్వాములు కావాలని, రోడ్లపై చెత్త వేయకుండా ఇంట్లోనే తడిచెత్త పొడిచెత్త



మార్నింగ్ వాక్‌లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

వేరుచేసి మున్సిపాలిటీ చెత్త బండిలో వేయాలని సూచించారు. వేసవి కాలంలో నీటి సమస్య, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మున్సిపాలిటీలో మౌలిక సదుపాయల కల్పనకు పెద్ద పీటవేస్తున్నామని తెలిపారు. దశల వారిగా సమస్యలన్ని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అనంతరం లక్ష్మీ నగర్ కాలనీలో మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తున్న కట్ట వెంకటేశ్వర్లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు వెంకటేశ్వర్లు, మద నయ్య, మల్లేష్, సూపర్ వైజర్ గాంధారి అశోక్, బిల్ కలెక్టర్ వినయ్, వాటర్ మెన్ శ్రావన్, ఎలక్ట్రీషన్ జిలాని, కాలనీ వాసులు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు




కాంగ్రెస్ పార్టీలోకి చేరిన నాయకులు

యాలాల్, మేజర్‌న్యూస్ (మార్చి 31)ః తాండూరు ప్రజా భవన్ కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వివిధ గ్రామల మాజీ సర్పంచ్లు అచ్యుతాపూర్ మసుదన్ రెడ్డి,రాఘుపూర్ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి మాజీ ఉప సర్పంచులు వార్డ్ సభ్యులు బిఆర్ఎస్ కార్యకర్తలు 300 పైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని అన్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రోజు రోజుకు తిరుగులేని బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నవారిని ఆహ్వానించి వారికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి, ఆర్బీఎల్ ఎండి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోషన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొడంగల్‌లో ఉచిత డీఎస్సీ కోచింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి

సీపీఎం జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 31): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఉచిత డీఎస్సీ కోచింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఎం వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య కోరారు. ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ పరీక్ష రాసేందుకు సిద్ధం అవుతున్న పేద నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం హర్షనీయం అన్నారు. కొడంగల్ ప్రాంతంలో పేద కుటుంబాలకు చెందిన నిరుద్యోగులు ఉన్నారని, వారందరు డీఎస్సీ పరీక్షకు సమాయత్తం అవుతున్నారన్నారు. టెట్ అర్హత సాధించిన నిరుద్యోగులు ఉద్యోగం సాధించేందుకు డీఎస్సీ ఉచిత కోచింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# యూనియన్ బ్యాంక్‌కి మంచి సేవలు అందించారు : మేనేజర్ జిషాన్



రిటైర్మెంట్ పొందిన బిచ్చయ్య ను సన్మానిస్తున్న బ్యాంకు మేనేజర్

కోటపల్లి మేజర్ న్యూస్ (మార్చి 31)ః కోటపల్లి యూనియన్ బ్యాంక్ లో గత 25 సంవత్సరాల నుండి పనిచేస్తున్న అటెండర్ బుచ్చయ్యను స్థానిక మేనేజర్ జిషాన్ అభినందించారు. ఆదివారం ఆయన రిటైర్డ్ మెంట్ కార్యక్రమాన్ని స్థానిక యూనియన్ బ్యాంకులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధికారి రాజేశ్వర చారి హాజరయ్యారు. గత 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని రిటైర్మెంట్ పొందిన బిచ్చయ్య వినోద దంపతులకు బ్యాంకు అధికారులు ఘనంగా సన్మానించారు. సందర్భంగా బ్యాంకు మేనేజర్ జీషాన్ మాట్లాడుతూ.... గత 25 సంవత్సరాల పాటు యూనియన్ బ్యాంకులో అటెండర్‌గా పనిచేసి ఎన్నో సేవలు అందించడం చాలా సంతోషకరమని అన్నారు. బ్యాంకు పనుల్లో అపారమైన అనుభవం ఉన్న బిచ్చయ్య రిటైర్మెంట్ తీసుకోవడం కాస్త బాధగానే ఉందని గుర్తు చేశారు. అంతటి అనుభవం ఉన్న వ్యక్తి బ్యాంకులో ఉండడం చాలా అవసరం అన్నారు. బ్యాంకు లో ఎన్ని రోజులు ఉత్తమ సేవలు అందించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ నవీన్, ఆర్డిఓ రాజీవ్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# జవహర్‌లాల్ నవోదయాకు ఎంపికైన సాత్విక



వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 31)ః మండల పరిధిలోని కొత్లాపూర్ గ్రామానికి చెందిన చిన్నారి సాత్విక జవహర్‌లాల్ నవోదయాకు ఎంపికైంది. విద్యార్థిని ఒకటవ తరగతి నుండి 4వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదవి నవోదయా ఎంట్రెన్స్ పరీక్ష రాసి సీటు దక్కించుకుంది. తల్లిదండ్రులు ఇమ్మానుయేల్, తల్లి పూలమ్మ వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ చిన్నారిని ఇబ్రహీంపట్నంలోని యూనివర్సల్ కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ ఇప్పించారు.

# అంబేద్కర్ కాలనీ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 31)ః మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో అంబేద్కర్ కాలనీ యూత్ అసోసియేషన్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏం.వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఏం.బద్రి, ప్రధాన కార్యదర్శి పి.హనుమంతు, కోశాధికారి ఎం. శ్రీనివాస్, సంస్కృత కార్యదర్శి తిరుమలేష్, క్రీడా కార్యదర్శి ఎం కృష్ణ,పత్రిక కార్యదర్శి పి.కుమార్, ప్రచార కార్యదర్శి డి.వెంకటయ్య సలహాదారులు వెంకటయ్య, చిన్న నరసింహులు, బాలకృష్ణ, రాములు, కిష్టయ్య, అంజి, హనుమంతు, నర్సిములు, బంధయ్య, బాబు ఎన్నుకున్నారు.

## ప్రజల పౌర హక్కులపై అవగాహనా కల్పించిన పోలీసు, రెవిన్యూ అధికారులు





**నారాయణ పేట న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుంది అని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 ఈ చట్టం యొక్క విశిష్టత, (పోక్సో చట్టం), (పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు.కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

## దేపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా

### - డీసీసీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట్ మండల పరిధిలోని దేపల్లె గ్రామంలో శుభకార్యంలో పాల్గొని ఇటీవల నూతనంగా గ్రామంలో నిర్మించిన సిసి రోడ్ ను డీసీసీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి దేపల్లె కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుని మరెన్నో నిధులు మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవాబ్ పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీరటి రామచంద్రయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు యాదవ్ నవాబ్ పేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోవళ్ళ రాజశేఖర్,దేపల్లే వెంకటేష్ గౌడ్, నీల్య నాయక్,శివ రాములు, భాస్కర్ నాయక్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అశోక్,వెంకటేష్,మాజీ సర్పంచ్ రాములు. బాలరాజ్ గౌడ్.ఎండీ షఫీ.కోట వెంకటేష్,అశోక్. విశ్వనాథ్,రాములు.రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకాల మైసమ్మ అమ్మవారినీ దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గ బల్మూరు మండలం జిన్ కుంట గేట్ సమీపంలో గల శ్రీ కనకాల మైసమ్మను ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శ్రీ కనకాల మైసమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు మాట్లాడుతూ నాగర్కర్నూల్ జిల్లా పార్లమెంటు స్థానంను బి ఆర్ ఎస్ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

### - రిటైర్డ్ లెక్చరర్ సుదర్శన్ గౌడ్







**మక్తల్, మేజర్ న్యూస్ :** మఖ్తల్ ప్రాంత విద్యార్థులు పట్టణ ప్రాంత విద్యార్థులకు ఏమాత్రం తీసిపోరని, అన్ని రంగాల్లో గట్టి పోటీ ఇచ్చే నైపుణ్యాలు మఖ్తల్ ప్రాంత విద్యార్థుల సొంతమని, కావాల్సిందల్లా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రిటైర్డ్ లెక్చరర్ సుదర్శన్ గౌడ్ అన్నారు. మఖ్తల్ పట్టణంలోని సాయి జ్యోతి పాఠశాలలో జరిగిన 20వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత సరస్వతీ చిత్రపటానికి పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆ తర్వాత ప్రతిభ చాటిన పాఠశాల విద్యార్థులు, ఉచిత మెడికల్ సీటు సాధించిన పూర్వ విద్యార్థి, ఉద్యోగాలు సాధించిన వారికి శాలువా కప్పి, జ్ఞాపికతో సత్కరించారు. ఆ తర్వాత ముఖ్య అతిథి సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చే విధంగా ప్రవర్తించాలని సూచించారు. మంచి స్నేహితులను తయారు చేసుకోవాలని, కష్టపడి చదివితేనే ఉన్నతంగా స్థిరపడతారని అన్నారు. ఆ తర్వాత పాఠశాల కరస్పాండెంట్ సాయి జ్యోతి వెంకటయ్య, ఛైర్మన్ చిట్యాల నర్సిములు, డైరక్టర్లు గోపాల్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, ముఖ్య అతిథి సుదర్శన్ గౌడ్ తోపాటు, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్య ఆచారి, బ్రహ్మానందం , మధు, పవన్, ఓం శాంతి సంతోషి లను శాలువా కప్పి సత్కరించారు. ఆ తర్వాత డ్యాన్స్ మాస్టర్ గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ముఖ్యంగా కరాటే ప్రదర్శనలో భాగంగా చిన్నారి క్రిష్ణాంగిని చేసిన సాహస కార్యక్రమం అబ్బురపరచింది. ఇక సూపర్ హిట్ మూవీ కాంతారా థీమ్ సాంగ్ లో విద్యార్థి చిట్యాల వినయ్ అద్భుత ప్రదర్శనతో అందరినీ మైమరిపించాడు. ప్రారంభంలో వినాయకుడి సాంగ్, రామాయణ నాటక ప్రదర్శన, అమ్మవారి పాటతో పాటు చిన్నారులు ప్రదర్శించిన డ్యాన్సులు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఆనంద్, మోనా నాయక్, శివ, ఇంతియాజ్, మంజుల, జ్ఞానేశ్వరి, మహేశ్వరి, సుజాత, రవళి, రమాదేవి, శైలజ, సంగీత, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్న ఉచిత హామీలను నిషేధించాలి

### - విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయాలలో రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్న ఉచిత హామీలపై నిషేధం విధించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి ,కేంద్ర ఎన్నికల సంఘానికి విశ్రాంత పీఈటి బి.గోపాలం విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ డబ్బుతో ఓటర్లకు లంచాలు ఇవ్వడం అనైతికమని ,రాజ్యాంగ విరుద్ధమని, ప్రజాస్వామ్య మనుగడకు ముప్పు కలుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఖజానాల్లోంచి ఓటర్లకు డబ్బు ఇవ్వడము లంచం కిందికి వస్తుందని, ఇది చాలా అన్యాయమని, ప్రజాస్వామ్య విలువలను, సాంప్రదాయాలను, రక్షించాలంటే ఉచితలకు అడ్డుకట్ట వేయాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత హామీలు ప్రకటించే పార్టీల గుర్తులను, రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఉచిత విద్య ,ఉచిత వైద్యం మాత్రమే అందించాలని, ప్రజలకు అన్ని ఉచితలను అందిస్తుంటే వారు సోమరిపోతులుగా మారుతారని, ప్రభుత్వ ఖజానాకు గండిపడి, లక్షల కోట్లు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ పరిపాలన స్తంభించిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉచితల్లిచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా నాయకులు, ఉచితలను పొందే ప్రజలు లంచం తీసుకున్నట్లుగా పరిగణించబడాల్సి వస్తుందని, ఉచితలను అందించే విధానానికి వెంటనే స్వస్తి పలకాలని బి.గోపాలం తెలిపారు. ఉచితాలు ప్రకటించి లబ్ధి పొందుతున్న రాజకీయ పార్టీలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ,ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని బి.గోపాలం అన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




**బిజినపల్లి మేజర్ న్యూస్ :** బిజినపల్లి మండలం గంగారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి హరీశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం గంగారం గ్రామంలో రైతు వేదికలో లక్ష్మీ శ్రీ పిల్లల హాస్పిటల్ నాగర్ కర్నూల్ వారి చేత డాక్టర్ కె ఉదయ్ కుమార్ ,డాక్టర్ కందూరి శ్రావణి ఇరువురు డాక్టర్లు ఉచితంగా చిన్నపిల్లలకు, స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కే ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో బడుగు బలహీన వర్గాల ప్రజలు కార్పొరేట్ హాస్పిటల్ లో అధిక మొత్తంలో డబ్బులు చెల్లించలేక తమ ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వహిస్తూ నానా రోగాల బారిన పడుతున్నారని ఆలోచనలతో ఈ సంవత్సరం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి రోడ్ లో నూతనంగా స్థాపించిన లక్ష్మీ శ్రీ అనే హాస్పిటల్ లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఒకే ఒక దృక్పథంతో మానవసేవయే మాధవసేవ అని నమ్మకంతో ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో ఎన్నో సంవత్సరాల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి నాణ్యమైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా హాస్పిటల్లో ప్రారంభించామని హర్షం వ్యక్తం చేశారు . అప్పుడే పుట్టిన పిల్లల నుంచి స్త్రీలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై అత్యాధునిక పరికరాలతో అనుభవజ్ఞులైన డాక్టర్ల చేత సామాన్య ప్రజలు సైతం సునాయాసంగా చెల్లించే రుసుము తో వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ఈ ఉచిత శిబిరం కార్యక్రమం ప్రతి ఆదివారం ఒక గ్రామాన్ని ఎంచుకొని అక్కడే క్యాంపు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా గుండ్లపల్లి హరీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ లివైద్యో నారాయణ హరి లిఅన్న పదానికి నిలువెత్తు నిదర్శనం లక్ష్మీ శ్రీ హాస్పిటల్ డాక్టర్లు చేస్తున్న సేవేనని స్వయంగా వారే గ్రామాల్లోకి వచ్చి ఒక రూపాయి ఆశించకుండా పేద ప్రజలకు వైద్య పరీక్ష నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. నేడు నిర్వహించిన ఉచిత సేవా శిబిరంలో దాదాపు 200 మంది ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా మందులు పొందారని ఇంత గొప్ప కార్యక్రమం గంగారం గ్రామంలో నిర్వహించిన డాక్టర్లకు గ్రామ ప్రజల నుంచి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది శివ ,మధు, సమ్రీన్, జంగిటి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## రుణాలను సకాలంలో చెల్లించాలి



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన రుణాలను ప్రజలు సకాలంలో సకాలంలో చెల్లించాలని ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంక్ కేంద్రంలో ఆదివారం మహిళా సంఘాల సభ్యులు, పలువురు రైతులు బ్యాంక్ వే నేజర్ అల్తాఫ్ హుస్సేన్, ఫీల్డ్ ఆఫీసర్ పారుక్ పాషలను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ స్వయం సహాయక వ హిళా సంఘాల సభ్యులు రుణ వాయిదాలను క్రమం తప్పకుండా చెల్లించడం వల్ల వడ్డీ తగ్గడంతో పాటు ఎక్కువ రుణాలను పొంది ఆర్థికంగా ఎదుగవచ్చన్నారు. అంతేకాకుండా తమ అవసరాలను ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు చేయాల్సిన అవసరం లేదని, క్రమం తప్పకుండా రుణాలను చెల్లించే రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకర్ల ద్వారా రుణ మంజూరు పొందవచ్చని వివరించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ఎన్నో పథకాల ఫలాలు పొందాలంటే బ్యాంక్ తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది మానస, అశోక్, జమీల్, వివోఏల మండల అధ్యక్షుడు వెంకట్రాములు, శుభాకర్, అంజనేయులు, స్వామి మహిళా సంఘాల సభ్యులు జయమ్మ, అనసూయ తదితరులు ఉన్నారు.